జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

ఆదివారం | 7-12-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 530 పేజీలు: 4 వెల : రూ.7





కృష్ణ నాయుడు, రాష్ట్ర కళింగ సంఘ అధ్యక్షులు

నరసన్నపేట
శాసనసభ్యులు
బగ్గు రమణమూర్తి
గార్కి
జన్మదిన
శుభాకాంక్షలు



- ఎడిటర్,
జాతీయ వార్త,
శ్రీకాకుళం




గురుగుబిల్లి ఝాన్సీ
మాజీ సర్పంచ్, హుస్సేన్‌పురం

## ఇలాగైతే..

* కొత్తూరు టీడీపీలో గ్రూపుల గోల బహిర్గతం
* ఎమ్మెల్యే మామిడికి వర్గరాజకీయాల భారమై మారిన పరిస్థితి
* ఆందోళనలో తెలుగు తమ్ముళ్లు

# టీడీ పాయె!



**కొత్తూరు, డిసెంబరు 6 (వార్త):** కొత్తూరు మండలంలో తెలుగుదేశం పార్టీలో వర్గపోరు రోజురోజుకూ ముదురుతోంది. ఈ అంతర్గత కలహాలు పార్టీ స్థానిక శ్రేణుల్లో అసంతృప్తి మంటలను రేపుతున్నాయి. ముఖ్యంగా పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు ఇది తలనొప్పిగా మారిందని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఇటీవల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ భామిని పర్యటనలో కొత్తూరు మండలం మీదుగా వెళ్లిన సందర్భంలో ఈ అంతర్గత విభేదాలు మరింతగా బహిర్గతమయ్యాయి. రెండు వర్గాల నాయకులు వేర్వేరుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి లోకేష్‌ను ఆహ్వానించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. వర్గాల మధ్య ప్రదర్శన యుద్ధం పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా మారిందని నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికలలోనూ ఈ వర్గపోరు కొనసాగుతోంది. కొన్ని వాట్సాప్ గ్రూపుల్లో 'మా నాయకుడు గొప్ప' అంటూ రెండు వర్గాల నాయకులు పరస్పర విమర్శల వర్షం కురిపించుకున్నారు. ఈ వర్చువల్ పోరాటం పాతపట్నం నియోజకవర్గంలో పార్టీకి ప్రతికూల వాతావరణం సృష్టిస్తోంది. ఇటీవల మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్‌తో ఒక సీనియర్ టీడీపీ నాయకుడి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సంఘటనపై ఒక వర్గం ఆ అధికారిని అనుకూలంగా, మరో వర్గం వ్యతిరేకంగా తీవ్ర విమర్శలు చేసింది. ఈ పరిణామాలు టీడీపీ అంతర్గత విభేదాలను మరింతగా ఉధృతం చేశాయి. ఇప్పటికే కొత్తూరులో తహసీల్దార్ సెలవుపై వెళ్లారు. అభివృద్ధి కార్యక్రమాల కంటే అంతర్గత రాజకీయాలు ఎక్కువ ప్రాధాన్యం సంతరించుకోవడం పట్ల పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రాబోయే స్థానిక ఎన్నికలకు ముందు ఈ వర్గపోరు టీడీపీకి గట్టి సవాల్‌గా మారే అవకాశం ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. వర్గ విభజన మరింత ముదిరితే, నాయకులు ఒకరినొకరు ప్రత్యర్థులుగా మారి పార్టీకి చేటు చేసే పరిస్థితి ఉత్పత్తి కావచ్చని వారు సూచిస్తున్నారు. పార్టీ పైనుంచి సమన్వయం చేయకుంటే, కొత్తూరు మండలంలోని ఈ వర్గపోరు రాబోయే ఎన్నికల్లో టీడీపీ స్థాయిపై తీవ్ర ప్రభావం చూపవచ్చని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

## మోడల్ పాఠశాల

# విద్యార్థిని అదృశ్యం

* పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యమే అంటున్న స్థానికులు
* ఆందోళనతో తల్లిదండ్రులు * కంచిలి పోలీసులకు ఫిర్యాదు



**సోంపేట, డిసెంబర్ 6(వార్త):** మఠం సరియాపల్లి గ్రామం వద్దగల మోడల్ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని అదృశ్యమైనట్లు కుటుంబీకులు తెలిపారు. మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని శుక్రవారం సాయంత్రం 4:30 గంటల సమయంలో పాఠశాల నుండి బయటకు వెళ్లిపోయినట్లు అధ్యాపక సిబ్బంది గుర్తించారు. వెంటనే వెతుకులాట ప్రారంభించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అయితే శనివారం ఉదయం వరకు ఎటువంటి జాడ లేకపోవడంతో విద్యార్థిని తల్లి, హాస్టల్ వార్డెన్ కలిసి కంచిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై ఉపాధ్యాయుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇటువంటి సంఘటనలు చాలా వరకు జరుగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఇటువంటి విషయాలు బయటకు పొక్కకుండా సిబ్బంది మేనేజ్ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి పారి నాయుడు తెలిపారు.




కింజరాపు సత్యనారాయణ
డి.సి. చైర్మన్, పర్లాం
జలుమూరు మండలం

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కొత్తూరులో అంబేద్కర్ 69వ వర్ధంతి

**కొత్తూరు,డిసెంబర్6 (వార్త):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా కొత్తూరులో దళిత మహాసభ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కొత్తూరు అంబేద్కర్ జంక్షన్ వద్ద ఈ కార్యక్రమాన్ని దళిత మహాసభ మండల అధ్యక్షుడు టొంపల తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నాయకులు, కార్యకర్తలు తమ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. సామాజిక సమానత్వం కోసం, అట్టడుగు వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి. సింహాచలం, వడమ శ్రీను, సీపీఎం నాయకులు సిర్ల ప్రసాద్,జి పొలయ్యా, రమణ ఫాస్టర్, పొట్నాన నాని, అనిల్ తదితరులు పాల్గొన్నారు.





## శాతవాహన కళాశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**మందస, డిసెంబరు 6(వార్త):** మందస మండలంలోని నారాయణపురంలో శాతవాహన కళాశాల జాతీయ సేవా శిబిరం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో శ్రీకాకుళం(రాగోలు) జేమ్స్ హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. శాతవాహన కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం విజయవంతమైందని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి.వనజ, శాతవాహన కళాశాల ఏఓ బి.శివ, ప్రిన్సిపాల్ ఎం.భాస్కర రావు, ఎన్ఎస్ఎస్ పీఓ బి.శాంతారావు, వలంటీర్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పల్లెల్లో జెండర్ అవగాహన ర్యాలీలు



**మందస, డిసెంబరు 6(వార్త):** జాతీయస్థాయిలో నేషనల్ రూరల్ లైవ్ లీవుడ్ మిషన్ మరియు రాష్ట్రస్థాయిలో సెర్ఫ్ సూచనల మేరకు నయీ చేతన్ 4.0 జండర్ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా ప్రతీ పల్లెలో మహిళలతో ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. వికసిత గ్రామీణ భారత్ దిశగా సమ్మిళిత వృద్ధికి ,ఆర్థిక సాధికారతకు మహిళలే ముందడుగు వేస్తూ, గ్రామాలలో మహిళా సంఘాలకు జెండర్ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా క్రియాశీల అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. మందస మండల పరిధిలోగల హరిపురం, బిన్నలమదనాపురం, సువర్ణాపురం, ఉమాగిరి తదితర గ్రామాలలో జండర్ ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న హ్యూమన్ డెవలప్మెంట్ యాక్టివిటీస్ లో భాగంగా మహిళా సంఘాల సభ్యులు పూర్తి అవగాహనతో హింసకు తావులేని కుటుంబాలు, జండర్ ఈక్విటీ సమాజం దిశగా పయనించాలని కోరారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, క్లస్టర్ కోఆర్డినేటర్లు మీనాక్షి, ముఖలింగం, వి.వో.ఏ.లు, రాములమ్మ, చంద్రిక, కరుణశ్రీ, అనూ, కేశమ్మ, గ్రామ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మందస మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గం



**మందస, డిసెంబరు 6(వార్త):** పోరాటాలంటే యూటీఎఫ్, యూటీఎఫ్ అంటే పోరాటాలు అని సగటు ఉపాధ్యాయుడే కాదు.. సోదర సంఘాల కార్యకర్తలు కూడా భావిస్తున్నారంటే పోరాట మార్గంలో యు.టి.ఎఫ్ సాధించిన విజయాలే అని చెప్పటంలో అతిశయోక్తి లేదని నూతన కౌన్సిల్ ఎలక్షన్ అధికారిగా వ్యవహరించిన జిల్లా కార్యదర్శి గున్న రమేష్ అన్నారు. మందస మండలం నూతన కార్యవర్గ కౌన్సిల్ సమావేశం మందస ఉన్నత పాఠశాలలో జరిగింది. నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా జన్ని సోమేశ్వరరావు, అధ్యక్షులుగా జగదీష్ బడిత్య, సహ అధ్యక్షులుగా ధర్మాపు కిరణ్, ప్రియాంక మహారాణా, ప్రధాన కార్యదర్శిగా దాసరి ఈశ్వరరావు, కోశాధికారిగా సోమనాథ్ శిష్టు, సిపిఎస్ కన్వీనర్ గా సారి ప్రేమ్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. సీనియర్ ఉపాధ్యాయుడు గున్న గంగాధరరావు మాట్లాడుతూ మండలంలో యూపీ పాఠశాలల సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి హైూన్నాలి, కొరడాబడి పాఠశాలలను పునరుద్ధరించడంలో యుటిఎఫ్ కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా పూర్వపు కార్యదర్శి రాజాన పరమేశ్వరరావు, మండల పూర్వపు గౌరవ అధ్యక్షులు జయరాం మాలి, కొర్ల తేజేశ్వరరావు, మండల పూర్వపు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిన్నింటి కొండలరావు, కొర్ల సోమేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్లు మజ్జి శివకేశ్వర రావు, ఎస్ ఆనందరావు, గున్న చంద్రశేఖర్, తరణి సోమేశ్వరరావు, గంట గోపాలకృష్ణ, పాలిన సాయికుమార్, బాలరాజున పాత్రో , పితాంబరం మాలి, బనిశెట్టి శ్రీనివాసరావు, ఎస్ రజిని, ప్రవీణ్ ప్రధానో, సత్యానంద బెహరా, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఈగల్ క్లబ్




**సోంపేట, డిసెంబర్6(వార్త):** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఈగల్ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈగల్ క్లబ్ ప్రతినిధులు కళాశాల యాజమాన్యం విద్యార్థులతో దీనిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అలవాటైతే జీవితం నాశనం అవుతుందని పేర్కొన్నారు. తోటి విద్యార్థులు ఎవరు మత్తుపదార్థాలు జోలికి వెళ్లకుండా కాపాడటమే ఉద్దేశమని పేర్కొన్నారు. పదిమంది విద్యార్థులు ఇద్దరు సీనియర్ లెక్చరర్లు ప్రిన్సిపాల్ తో కలిసి క్లబ్ ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ మోహన్ రావు, ఈగల్ క్లబ్ కోఆర్డినేటర్స్ రజనీకుమారి, వెంకట్రావు, మహిళా పోలీస్ సంధ్య ఎన్ ఎస్ ఎస్ పి ఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలి

**పలాస, డిసెంబర్6 (వార్త):** మున్సిపాలిటీ అభివృద్ధి పనుల్లో నిబంధనల మేరకు నాణ్యతగా పనిచేయాలని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. శనివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 23వ వార్డు అన్నపూర్ణ ఆశ్రమం వీధిలో పది లక్షల రూపాయలు మున్సిపల్ జనరల్ ఫండ్ తో సిసి డ్రైన్లు పనులు జరుగు చున్న సందర్భము పర్యవేక్షణలో భాగంగా మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస మున్సిపాలిటీని సర్వ సుందరంగా తీర్చిదిద్దాలంటే మనమందరం శ్రద్ధ చూపాలని కోరారు. పలాస మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తయారు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. పనులు నాణ్యతతో నిబంధనలను అనుసరించి జరగాలని ఎమినిటీ సెక్రటరీ గౌతమిని కాంట్రాక్టర్ ను చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో డబ్బీరు నాగభూషణం ప్రసాదపంతులు పాల్గొన్నారు.

# భారత జాతికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మణీయం



**మందస, డిసెంబరు 6(వార్త):** ప్రపంచమేధావి బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా వాడవాడలా వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మోహనరావు, కార్యదర్శి ఎస్.కాళిదాసు, పి.వసంతరావు, వై.తులసీదాస్, బడియా వల్లభరావు, బడియా శాంతారావు, కోర్నా గంగారావు, జె.శాంతారావు, మందస సర్పంచ్ ప్రతినిధి సీహెచ్ లక్ష్మణమూర్తి, పి.శ్రీనివాసరావు, నగిరి కరువులు, మట్ట ధనరాజ్, వెంకట్రావు, హరిపురం, మందస, వీజీపురం, మందస పంచాయతీ కార్యాలయం మందసలతో పాటు వివిధ ప్రదేశాలు వద్ద పాల్గొని, ఘనంగా నివాళులు అర్పించారు. పంచాయతీ కార్యాలయం వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పంచాయతీ ఈఓ నవీన్ కుమార్ సర్పంచ్ ప్రతినిధి సీహెచ్ లక్ష్మణమూర్తి, సామాజికవేత్త గంగారావు, శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది నివాళులు అర్పించారు. నవ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మణీయమని కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి సేనాపతి మురళి అన్నారు. స్థానిక పంచాయతీ పరిధిలో ముకుందపురం గ్రామంలో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని నివాళులు అర్పించారు. ఇటీవల ముకుందపురం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి సంబంధించి సుమారు 40 వేల రూపాయలు వెచ్చించి రేకు షెడ్, ప్రాంగణం ఫ్లోరింగ్, టైల్స్








తో నూతనంగా ఆయన తయారు చేయించారు. ఈ సందర్భంగా స్థానిక పెద్దలు, మహిళలు సేనాపతి మురళిని వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గవ్వ భీమారావు, స్థానిక పెద్దలు కోమటి తిరుపతిరావు, టి.గోపి, బి.వాసుదేవరావు, టి.చంద్రశేఖరం, బి.నారాయణ, బి.బాలకృష్ణ, బి.శంకరరావు, బి.రాజులు, బి.తులసమ్మ, బి.రవి, బి.మాలతి, జోగేశ్వరమహాపాత్రో, కె.బాబురావు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సొండిపూడి ఆవరణలో భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా విగ్రహదాత రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్ నగిరిలక్ష్మీనారాయణ, పాఠశాల హెడ్ మాస్టర్ సుందర్ సాల్మన్, వై.తులసీదాస్, నగరి కరుణాకర్, ఎన్.అరుణకుమార్, కె.వెంకటరమణ, ఎస్.నారాయణరావు, ఎస్.విజయ్, ఆర్.చంటి బాబు, విద్యార్థులు ఘన నివాళులర్పించారు. కొత్తపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి కొత్తపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూన వేణుగోపాలరావు సమక్షంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, స్థానిక పెద్దలు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు బడియా పురుషోత్తం, పిలక కుపేంద్రరావు, రట్టి చిరంజీవులు, తంప గౌరమ్మ, బడియా కమలమ్మ, తెప్ప జ్యోతి, మర్రిపాటి అప్పలమ్మ తదితర మహిళలు పాల్గొన్నారు

# రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్





**పలాస, డిసెంబర్6 (వార్త):** ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వైసిపి పార్టీ పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం 19 వ వార్డు సూది కొండలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితవాడల్లో పుట్టిన అంబేద్కర్ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి ఉన్నత చదువులు చదివి ప్రపంచ దేశాలు తిరిగి అక్కడి రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించడన్నారు. తన కుటుంబాన్ని త్యాగం చేసి అంబేద్కర్ అందించిన రాజ్యాంగం నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉందన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రభుత్వం చేసే కుట్రలను సాగనివ్వమని రాజ్యాంగాన్ని మారిస్తే ఊరుకునేది లేదని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ క్రిష్ణ, సనపల.క్రిష్ణ, దళిత నాయకులు దుమ్ము.రాజు, జోగి.సిమ్మయ్య, దేవాది.బుడ్డు, జోగి.ఆనంతు, పైల.లక్ష్మీ మొదలగువారు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, ఇటీవల భారత రాజ్యాంగం అమలుకు బదులు రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతుందని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు అన్నారు. శనివారం కాశీబుగ్గలో గల స్థానిక బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వైయస్సార్సీపి నాయకులు డాక్టర్ అప్పలరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పలరాజు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప దార్శ నికుడని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం ద్వారానే ప్రతి ఒక్కరికి సమాన హక్కులు అందాయన్నారు. అంటరానితనం, కుల వివక్ష రూపుమాపడానికి అనేక పోరాటాలు చేయడమే కాకుండా వెనుకబడిన వర్గాల వారికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన విషయాన్ని డాక్టర్ అప్పలరాజు గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు గత వైయస్సార్సీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశారన్నారు. సమాజంలో అసమానతలు రూపు మాపడంలో ప్రజలకు ఉచిత విద్య, వైద్యాన్ని అందించారన్నారు. ఏకంగా రూ. 2.80 లక్షల కోట్లను ప్రజా సంక్షేమానికి వెచ్చించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో ఎక్కడా లేని విధంగా నేడు రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని ఆయన విమర్శించారు. మద్యం, ఇసుక మాఫియా, భూకబ్జాలు,దౌర్జన్యాలు, దాడులు, హత్యలు ఇలా ఎన్నో దారుణాలు చోటు చేసుకుంటున్నాయన్నరు.వాక్ స్వాతంత్ర్యాన్ని హరిస్తూ కేసులు నమోదు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తప్పుగా బుద్ధి చెబుతారని డాక్టర్ అప్పలరాజు హెచ్చరించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేందుకు ప్రజా పోరాటానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్, వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, వైయస్ఆర్సీపీ పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్, కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాస్, సవర సోమేష్, పిచ్చుకల అజయ్, పలాస మాజీ ఎంపీపీ బత్తిన హేమేశ్వర రావు, వైఎస్ఆర్సిపి నేతలు మార్పు యుగంధర్, శ్రీహరి, వెంకటరమణ, గౌరీ త్యాడి తదితరులు పాల్గొన్నారు.

## పలాస మునిసిపల్ కార్యాలయంలో...

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు బీఆర్ అంబేద్కర్‌కి శనివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, యావత్ భారత దేశానికి మార్గదర్శిని, ఆయన రచించిన రాజ్యాంగం మన దేశానికి ఆత్మ వంటిదని చెప్పారు. పేద, బలహీన వర్గాల ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, హక్కులను అందించడానికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్. ఆయన ఆశయాలను నిజం చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. యువతరం అంబేద్కర్ ఆశయాలను, ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన చూపిన విద్య యొక్క ప్రాధాన్యతను అందరూ గుర్తించాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ ఐ శ్రీనివాసులు, మున్సిపల్ సిబ్బంది కిరణ్, ప్రేమ్ చందు, డబ్బీరు నాగు, అమర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ బాటలో నడవాలి

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు పలాసలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల సాధికారత, పేద, బడుగు వర్గాల శ్రేయస్సు కోసం ఆయన జీవితాంతం కృషిచేస్తూ స్వేచ్ఛ, సమానత్వం కోసం పరితపించారు. నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన పాటు ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ కార్యదర్శి సప్ప నవీన్,పట్టణ కూటమి నాయకులు లొడగల కామేష్, రవిశంకర్ గుప్తా,మల్లేష్ గౌడ్, చిన్ని, డొక్కరి శంకర్, సవర రాంబాబు, నాని, రామక్రిష్ణ,కొరికాన శంకర్, గురిటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కోటి సంతకాలు సేకరణ

**పలాస, డిసెంబర్6 (వార్త):** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పిలువు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ ప్రజాఉద్యమం, రచ్చబండ ద్వారా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. పలాస నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు బమ్మిడి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శిష్టు గోపీ సమక్షంలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సూచనలు మేరకు కాశీబుగ్గ బస్టాండ్ సమీపంలో వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాలుసేకరణ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త పోరాటాన్ని కొనసాగిస్తోంది, ఇందులో కోటి సంతకాల సేకరణ ప్రచారం ప్రధానమని బామ్మిడి సంతోష్ అన్నారు.ఈ పోరాటం వైస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే చంద్రబాబు నాయుడు ప్రభుత్వ నిర్ణయంపై విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాల్ని కొనసాగిద్దాం

**పలాస, డిసెంబర్6 (వార్త):** అంబేద్కర్ ఆశయాన్ని కొనసాగించాలని బిజెపి ఉపాధ్యక్షులు పాలవలస వైకుంఠరావు అన్నారు. కాశీబుగ్గలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగాన్ని వ్రాసి మనందరికీ అందించి ఇప్పటివరకు ఆ రాజ్యాంగాన్ని అనుసరించుతున్న మన దేశ ప్రజలకు అంకితం చేసిన ఆ మహనీయులని చెప్పారు. ఈ కార్యక్రమంలో మీల జోగారావు, పోలాకి రాజు, డొక్కర రమేష్ పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# మృతుని కుటుంబానికి సర్పంచ్ సింహాద్రి నాయుడు ఆర్థిక సాయం

**కొత్తూరు,డిసెంబర్6 (వార్త):** గురండి పంచాయతీ పరిధిలోని కాశీపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పెద్దిన నరసింహులు కుటుంబానికి గ్రామ సర్పంచ్ బోర సింహాద్రి నాయుడు తమ వంతు సహాయాన్ని అందించారు.?శనివారం నాడు సర్పంచ్ సింహాద్రి నాయుడు మృతుని ఇంటి వద్దకు స్వయంగా వెళ్లి, వారి కుటుంబ సభ్యులకు మొట్టమొదటగా డెత్ సర్టిఫికేట్‌ను అందజేశారు. అనంతరం, మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మానవతా దృక్పథంతో రూ. 7,000ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ ఆర్థిక సాయాన్ని గ్రామ సర్పంచ్ బోర సింహాద్రి నాయుడుతో పాటు, గ్రామ సచివాలయానికి చెందిన సెక్రటరీ శ్రీనివాస్, వీఆర్వో బాలకృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ వాసు సంయుక్తంగా కలిసి అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సింహాద్రి నాయుడు కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు.కష్టకాలంలో బాధిత కుటుంబానికి సర్పంచ్ చేసిన సహాయాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పార్వతీశం, మధు, నాగభూషణ్, ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అంబేడ్కర్‌కు నివాళి

**నరసన్నపేట, డిసెంబర్ 6(వార్త):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు ధర్మాన కృష్ణదాస్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆయన సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ధర్మాన రామమనోహర్ నాయుడు పాల్గొని అంబేద్కర్ చూపించిన సమానత్వ మార్గాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లి సత్యనారాయణ, రాష్ట్ర ఎస్ఈసీ మెంబర్ గొండు కృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యెన్ని ధనుంజయ్ రావు, రాష్ట్ర పోలినాటి వెలమ విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గేదెల పురుషోత్తం, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ముంజేటి కృష్ణమూర్తి, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు దామ మన్మధరావు, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు రౌతు శంకరరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పొన్నాడ రుషి, రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ సభ్యులు గుజ్జల యోగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సతివాడ రామినాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి నిలాపు గోవింద, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, యజ్జల గురుమూర్తి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నవిరి పోతయ్య, జిల్లా ఎస్సీ సెల్ సభ్యులు ఉంకీల గోపి, మండల ప్రధాన కార్యదర్శి దివ్వవలస త్రినాథ రావు, మండల సోషల్ మీడియా అధ్యక్షులు చింతాడ సోమేష్, ఊటపల్లి కృష్ణారావు కూడా పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి కొనసాగించనున్నట్టు నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

## టీడీపీ ఆధ్వర్యంలో..



**నరసన్నపేట,డిసెంబర్ 6(వార్త):** నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆదేశాల మేరకు నరసన్నపేట పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని వివిధ ప్రాంగణాల్లో నివాళుల కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని లక్ష్మి టాకీస్ సమీపంలో, తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. సామాజిక న్యాయం, సమానత్వ స్థాపనలో అంబేద్కర్ పోషించిన పాత్రను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు కూటమి నేతలు పాల్గొని అంబేద్కర్ సేవలను కీర్తించారు. కార్యక్రమాన్ని పార్టీ కార్యాలయం నరసన్నపేట ఆధ్వర్యంలో నిర్వహించారు.

## అంబేద్కర్ వర్ధంతి..



**జలుమూరు, డిసెంబర్ 6(వార్త):** నరసన్నపేట నియోజకవర్గ పరిధి లోని జలుమూరు మండలంలో ఉన్న ఎంఎస్ఎన్ పాఠశాలలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంలో ముఖ్య అతిథిగా హాజరైన నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మామిడి సత్యనారాయణ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి తలపులరించారు.



అంబేద్కర్ దేశ నిర్మాణంలో పోషించిన కీలకపాత్రను ఆయన ఈ సందర్భంగా స్మరించుకున్నారు. రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ సిబ్బందిలో చిన్నారావు, అమ్మలు, చైతన్య, చిన్నమ్మడు, అనుధర్మ, భాగ్య, సుగుణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. కార్యక్రమం సాదాసీదాగా, మర్యాదపూర్వక వాతావరణంలో నిర్వహించారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్



**జలుమూరు, డిసెంబర్ 6 (వార్త):** రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం జలుమూరు మోడల్ ప్రాథమిక పాఠశాలలో స్మరణ సభ నిర్వహించారు. హెచ్ఎం మాధవరావు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ, "అంబేడ్కర్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకం. ఆయన చూపిన విద్యా, సమానత్వ మార్గం ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి" అని అన్నారు. సమాజ అభివృద్ధికి అంబేడ్కర్ జరిపిన పోరాటం అపారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మెండ రామారావు, సతీష్, లక్ష్మణరావు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా కార్యక్రమంలో భాగస్వాములై మహానుభావుని జ్ఞాపకాన్ని గౌరవించారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**ఇచ్ఛాపురం, డిసెంబర్6 (వార్త):** మండలంలోని విద్యా వనరుల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి 69వ వర్ధంతి సందర్భంగా ఇరువురు మండల విద్యాశాఖ అధికారుల ఆర్థిక సహకారంతో విగ్రహ స్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ కురుమన అప్పారావు మరియు ఎంఈఓ 2 ఎస్ విశ్వనాథంలు పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు. మండలంలోని ఉపాధ్యాయులు, ఎం ఆర్ సి సిబ్బంది అంబేద్కర్ వారి విగ్రహావిష్కరణలో పాల్గొన్నారు. అంబేద్కర్ సేవలను భారతదేశ్యానికి రాజ్యాంగ నిర్మా దిశలో మనకి చూపినటువంటి తన యొక్క విలువలతో కూడిన విద్యను పలువురు వక్తలు మరియు ఎంఈఓలు ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని వక్కానించారు. అంబేద్కర్ కి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి





**ఎల్ ఎన్ పేట, డిసెంబర్ 6(వార్త):** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని మండల ప్రత్యేక ఆహ్వానితులు రెడ్డి రామారావు అన్నారు. శనివారం ఎల్ ఎన్ పేట జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా భారత ప్రభుత్వం పాలన జరుగుతుందని ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**జి.సిగడాం, డిసెంబర్6(వార్త):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. జి.సిగడాం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు పైల విష్ణుమూర్తి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి ముద్దాడ గౌరీశంకరరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి వజ్జపర్తి రఘురాం, త్రినాథరావు, కార్యకర్తలు, నాయకులు, యూత్ పాల్గొన్నారు.



# రైతన్నా మీకోసం.. పచ్చి అబద్ధాల మేళం

### వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు



**పలాస, డిసెంబర్6 (వార్త):** ఆరుగాలం శ్రమించి పంటను పండించే అన్న దాతకు చేయూతనివ్వవలసిన కూటమి ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తుందని, అన్నదాత వెన్ను విరుస్తున్న కూటమి ప్రభుత్వం వారిని మభ్య పెట్టేందుకు 'రైతన్నా మీకోసం' అనే బోగస్ కార్యక్రమానికి తెరలేపిందని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు అన్నారు. శనివారం పలాసలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతును రాజు చేస్తామని, ఇంకొకసారి వ్యవసాయం దండగ అంటూ మనసులో మాటను అమలు చేస్తున్నారని, చెప్పడానికి ఉచిత పంటల భీమాకు ఎసరు పెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెల్లిందంటూ బమ్మిడి దుర్యోధనరావు వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్నదాత నడిచి గొప్పలు చెబుతున్నారని, రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేశారని, దాదాపు అధికారం చేపట్టి ఏడాదిన్నర అవుతున్న గాని అన్నదాతలకు చేసింది ఏమీ లేదని, మీకోసం అంటూ మరో కొత్త మోసానికి కూటమి ప్రభుత్వం తెరతీసిందని ఆయన ఆరోపించారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా'రైతన్నా.. మీకోసం'కార్యక్రమం కేవలం ప్రచార ఆర్భాటమే తప్ప క్షేత్రస్థాయిలో రైతాంగం సమస్యలపై తెలుసుకునే ప్రయత్నం చేయికపోవడం సర్కార్ కర్షకులు అంటే ఎంత చిన్న చూపో అర్థమవుతుందన్నారు. క్షేత్రస్థాయిలో రైతుల ఇండ్ల నివాసాలు వద్దకు వెళ్లే ధైర్యం కూటమి ప్రభుత్వ పాలకులకు లేదని ఆయన విమర్శించారు .కూటమి ప్రభుత్వంలో కర్షకులు పండించిన పంటలకు ధరలు ఉన్నాయని పాలకులు, కూటమి నేతలు చెప్పగలరా అనే అభిప్రాయం అన్నదాతలు వ్యక్తం చేస్తున్న గాని, పాలకులు నుంచి సమాధానం రావడంలేదని ఆయన పేర్కొన్నారు. అన్నదాతకు భరోసా లేకుండా చేసిన కూటమి సర్కార్... సమస్యలను పక్కదారి పట్టించేందుకు చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమం అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం మద్దతుపై వ్యవసాయ, ఉద్యాన, పట్టు, ఆక్వా, పాడి, పౌల్ట్రీ రైతులందరికీ అవగాహన కార్యక్రమాలు పేరిట మరో గారడీకి కూటమి సర్కార్ తెర లేపింది అన్నారు. ఈ 18 నెలల కాలంలో అన్నదాతలకు చేసిందేమీ లేకపోయినా ఇప్పుడు ప్రచార ఆర్భాటం కోసం హడావుడి కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ప్రశ్నించేందుకు కర్షకులు సిద్ధంగా ఉన్నారన్నారు .ఇప్పటికైనా కూటమి సర్కార్ కళ్ళు తెరచి రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని బమ్మిడి దుర్యోధన రావు స్పష్టం చేశారు.

# ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక బాధ్యత

### జిల్లా ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ వనజ



**పలాస, డిసెంబర్6 (వార్త):** జాతీయ సేవ పథకం(ఎన్ఎస్ఎస్) ద్వారా వాలంటరీలకు సామాజిక బాధ్యత పెరుగుతుందని జిల్లా ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ వనజ అన్నారు. శనివారం పూండి గోవిందపురం ప్రభుత్వ కళాశాలలో గత 5 రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ సేవ ప్రత్యేక పథకం నిర్వహిస్తున్న పనులను పరిశీలించి వాలంటరీలకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వల్ల మీరు నేర్చుకున్నది ఏంటి, గ్రామాలు పరిశుభ్రత, అవగహన సదస్సులు ఇలాంటి కార్యక్రమాలు ద్వారా మీకు నాయకత్వ లక్షణాలు వస్తాయని అన్నారు. వక్తిగత బాధ్యత కన్నా సామాజిక బాధ్యత ఉండాలని అన్నారు. 7రోజులు మాత్రమే సేవలు కాకుండా ప్రతీ శనివారం ఒక గంట పాటు వివిధ కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఇక వైపు చదువు మరో వైపు సామాజిక స్పృహ కలిగి ఉండాలని అన్నారు. శుక్రవారం మీరు నిర్వహించిన మెగా వైద్య శిబిరం బాగుందని, వాలంటరీలు అందరూ కృషితో విజయవంతం చేసినందుకు అభినందనలు అని అన్నారు. మధ్యాహ్నం జీ ఎస్టీ పై హిస్టరీ అధ్యాపకులు భాగ్యలక్ష్మి అవగాహన పరిచారు. వాలంటరీలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, ఎన్ఎస్ఎస్ పీవో ఎస్ రూప్ సుందర్, అధ్యాపకులు ఝాన్సి, రాంబాబు, శోభారాణి, అలెఖ్య, సౌజన్య, వాణి, రమణ ,పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కారం కాని

# సర్వసభ్య సమావేశాలు ఎందుకు?

### యూరియా ఎరువు కొరతపై.. అధికారులపై సభ్యుల నిలదీత



**జి.సిగడాం, డిసెంబర్6(వార్త):** రైతులకు యూరియా కొరత తీర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎంపీటీసీ సభ్యులు కుమరాపు రమేష్ నాయుడు, కీర్తి తవుడమ్మ, సర్పంచ్లు బుడారి లక్ష్మణరావు, వడిశ మహేశ్వరరావు, తొత్తడి రామారావు, కంది రమాదేవి మండిపడ్డారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యలయంలో ఎంపీపీ మీసాల సత్యవతి సమక్షంలో,ఎంపీడీవో జి.రామకృష్ణారావు ఆద్యర్వంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం సకాలంలో యూరియా అందించలేకపోతుంది. రైతు సేవా కేంద్రాలు, వద్ద పని చెడి రైతులు బారులు తీరుతున్నారంటే అవసరం ఎలా ఉందో ప్రభుత్వానికి,అదికారులకు అర్థం అవుందా అదికార పార్టీ నాయకులకే ఎరువు అందుతుదని వారు ఎవరికి చెపితె వారికే ఎరువు అందించడం ఎంతవరకు సభవు అని మండల వ్యవసాయ అదికారిణి ప్రశ్నించారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు ప్రజా ప్రతినిధులు గాని,ప్రజలకు గాని ఇటువంటి సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్య ధోరణతో విధులు నిర్వహిస్తున్నారని జెడీటీసీ సభ్యులు కాయల రమణ సభ దృష్టికి తీసుకొని వచ్చారు.పలువురు అదికారులు తమ వెంట తెచ్చుకున్న నివేదికలను సభ్యులకు చదివి వినిపించారు. ఎన్ని సర్వసభ్య సమావేశాలు జరిగినా సమస్యలు పరిష్కార చర్యలు దాఖలే కనిపించడం లేదని సభలో సభ్యులు కుమరాపు రమేష్ నాయుడు, దారబొయిన రెయ్యమ్మ చెప్పుకొస్తున్నారు. ఈ సమావేశంలో మండల ప్రజా పరిషత్ పత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకట రమణ, డిటి.ఎన్. నిర్మల, వైస్ ఎంపీపీ మీసాల స్వాధ్వీమణి, తోలేటి వెంకట్రావు, ఎంఈఒ అరసాడ రవి, ముళ్ళ శ్రీనివాసరావు, ఏఈ కుసుమ, లతాశ్రీ, యువరాజు, ఈసీ గేదేల పురుషోత్తం, ఎపీఎం రెడ్డి రామకృష్ణకృష్ణ, ఎంపీటీసీలు, సర్పంచ్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు పూర్తి చెయ్యండి



**పలాస, డిసెంబర్6 (వార్త):** 2019 నుండి 2024 మధ్య ఆగిపోయిన ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేయాలని సోషల్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ చెన్నూరు మల్లేశ్వరరావు ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వివిధ వర్గాలవారికి ఎస్సీ వారికి 50,000, బీసీ వారికి 50,000, ఎస్టి వారికి 75,000, ఆదివాసీ గిరిజనులకు లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది.ఇల్లు నిర్మాణాలు పూర్తి చేస్తే బిల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇల్లు నిర్మాణాలు అప్పు చేసైనా పూర్తి చేసి మీ పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేసుకోండని కోరారు.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి



**నరసన్నపేట, డిసెంబర్ 6 (వార్త):** ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ సత్యనారాయణ, సూపరిండెంట్ పొదిలాపు శ్రీనివాస్ శనివారం అధికారులు మరియు సిబ్బందిని ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా "ప్రజలు నేరుగా ప్రభుత్వానికి తెలియజేసే సమస్యలకు అధికారులు వెంటనే స్పందించాలి. వచ్చేసిన ఫిర్యాదులను వాయిదా వేయకుండా తక్షణమే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలి" అని సూచించారు. సమీక్షా సమావేశంలో సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# వార్షిక క్రీడల ముగింపు



**ఇచ్ఛాపురం, డిసెంబర్6 (వార్త):** జ్ఞాన భారతి పాఠశాల సెక్రెటరీ సీఈవో జోహార్ ఖాన్ అధ్యక్షతన పాఠశాల ఆవరణలో వార్షిక క్రీడా వేడుకల ముగింపు సంబరాలు జరిగాయి. గత వారం రోజులు పాటు పాఠశాల విద్యార్థులకు వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో ఎంఈవో అప్పారావు,ట్రస్టీ రమణమూర్తి ప్రిన్సిపాల్ ఐ.బి పండా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ క్రీడా పోటీలకు ఏర్పాట్లు

**ఇచ్ఛాపురం, డిసెంబర్6 (వార్త):** సురంగి రాజా క్రీడా మైదానంలో సోమవారం నుండి జరగనున్న నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ క్రీడల నిర్వహణ కొరకు అవసరమైన కోర్ట్స్ అండ్ రన్నింగ్ ట్రాక్ లను సిద్ధం చేశారు. పిఈటి జోన్ 1 అధ్యక్షులు. పద్మనాభ రెడ్డి, కృష్ణ పోడియా,పిఈటి లు పాల్గొన్నారు.

# సారవకోటలో వ్యక్తి ఆత్మహత్య

**సారవకోట, డిసెంబర్ 6 (వార్త):** సారవకోట మండలంలోని అలుదు గ్రామంలో మద్యం కోసం డబ్బులు అడిగిన విషయంలో భార్యతో జరిగిన వాగ్వి వాదం అనంతరం కొర్రాయి శంకరరావు (55) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. శు క్రవారం రాత్రి మద్యం కోసం డబ్బులు అడగగా భార్య నిరాకరించిందని, దీనితో మనస్థాపం చెందిన శంకరరావు గృహంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అతని భార్య శనివారం పోలీసులకు తెలిపింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ కుమార్ వెల్లడించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జరిమానా



**సారవకోట, డిసెంబర్ 6 (వార్త):** సారవకోట మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించినట్లు ఎస్ఐ అనీల్ కుమార్ తెలిపారు. కొన్ని రోజుల క్రితం రోడ్లపై మద్యం సేవించి వాహనాలు నడిపినట్టు గుర్తించిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం వారిని పాతపట్నం కోర్టుకు హాజరు పరచినట్లు ఆయన వివరించారు. శుక్రవారం కోర్టులో విచారణ జరిగిన సందర్భంగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపి ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించినందుకు ఇద్దరికీ రూ.10 వేల చొప్పున జరిమానా విధించినట్లు జడ్జ్ తీర్పు వెల్లడించినట్టు ఎస్ఐ తెలిపారు. ప్రజల రక్షణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అనీల్ కుమార్ హెచ్చరించారు.

# ఆర్టీసీ కాంప్లెక్స్లో డాగ్ స్క్వాడ్ తనిఖీ



**నరసన్నపేట, డిసెంబర్ 6 (వార్త):** నరసన్నపేట ఆర్టీసీ కాంప్లెక్స్లో పోలీ సులు శనివారం డాగ్ స్క్వాడ్ సహాయంతో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సోదాలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. తనిఖీల సందర్భంగా కాంప్లెక్స్లోని అన్ని దుకాణాలు, ప్రయాణికుల లగేజీలు, బస్సుల్లోని సీట్లు, డబ్బాలు పూర్తిగా పరిశీలించారు. గంజాయి రవాణా ఇటీవల పెరుగుతున్న నేపథ్యంలో నిరోధక చర్యగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సామాన్య ప్రజల భద్రత, అక్రమ రవాణాను అరికట్టేందుకు ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**మెళియాపుట్టి డిసెంబర్ 6 (వార్త):** రోజువారి లాగే తన పని ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో బాలుడు రోడ్డు మార్గం దాటుతుండగా అటుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ప్రమాదం సంభవించి బాలుడితో పాటు ద్విచక్ర వాహనం పైనున్న వాహనదారునికి సైతం గాయాలైన సంఘటన మెళియాపుట్టి మండల కేంద్రంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శనివారం రాత్రి సుమారు ఎనిమిది గంటల ప్రాంతంలో పెద్ద పద్మాపురం గ్రామానికి చెందిన యెన్ని హరికృష్ణ (40) మెళియాపుట్టిలో తన పని ముగించుకుని మెళియాపుట్టి నుండి పెద్దపద్మాపురంలో తన ఇంటికి వెళుతున్న క్రమంలో మెళియాపుట్టి మండల కేంద్రంలో ఎగువ వీధిలో జయదేవ్ (7) అనే బాలుడు రోడ్డు దాటుతుండగా ప్రమాదం సంభవించిందని స్థానికుల ద్వారా తెలుస్తుంది. ఈ ప్రమాదంలో హరికృష్ణ తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు మెళియాపుట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడ గాయాలైన హరికృష్ణకు ప్రథమ చికిత్సను చేసి మెరుగైన వైద్యం నిమిత్తం టెక్కలి సామాజిక ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

**జి.సిగడాం, డిసెంబర్6(వార్త):** ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పనాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రం బలిజీ కళ్యాణ మండపంలో టిడిపీ మండల అధ్యక్షుడు కుమరాపు రవి కుమార్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో వినతులను స్వీకరించారు. ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను తెలపాలని కోరారు. అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. స్వీకరించిన వినతులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికా రులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జి.సిగడాం పీఎసీఎస్ అద్యక్షులు బెవర జగన్నాధరావు, కుదిరెళ్ల బుజ్జి, టంకాల మౌళీశ్వరరావు, మజ్జి కన్నం నాయుడు, సి. గోవిందరావు, గౌరీ, మీసాల మోహన్, బోగాది అప్పల నాయుడు, మక్క నారాయణ రావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బ్యాంకింగ్ సేవలపై అవగాహన

**ఇచ్ఛాపురం,డిసెంబర్6(వార్త):** పంజా వీధి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తరగతి ఉపాధ్యాయుడు భాస్కరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆదినారాయణ, రాణి దుర్గమ్మ, శైలజ, సౌజన్య, సుశీల నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు

## ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్

**ఇచ్ఛాపురం,డిసెంబర్6(వార్త):** మండలం మండపల్లి పంచాయితీ పూర్వ కార్యదర్శులు గురుమూర్తి, ఎస్.కృష్ణలను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు ఎంపీడీఓ ఏ.ప్రభాకరరావు తెలిపారు. పంచాయతీ పరిపాలనకు సంబంధించి రికార్డులలో తారుమారు, ఆర్థిక వ్యవహారాల్లో తేడాలు రావడంతో జిల్లా పంచాయతీ అధికారి భారతీ సౌజన్య సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు అందాయని తెలిపారు.

## డిప్యూటీ ఎంపీడీఓగా రాజేష్



**ఇచ్ఛాపురం,డిసెంబర్6(వార్త):** స్థానిక మండల పరిషత్ కార్యాలయం డిప్యూటీ ఎంపీడీఓగా ఎం.రాజేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖ మెట్రోపాలిన్ రీజన్ డవలప్మెంట్ అథారిటీ సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ఆయన పదోన్నతిపై డిప్యూటీ ఎంపీడీఓగా విధుల్లో చేరారు. ఎంపీడీఓ సిబ్బంది పుష్ప గుచ్ఛంతో ఘనంగా ఆయన్ని స్వాగతం పలికారు.

## ఘనంగా ప్రపంచ నేలల దినోత్సవం



**శ్రీకాకుళం, డిసెంబర్ 6 (వార్త):** కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా శ్రీకా కుళం నగరంలో శుక్రవారం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంవత్సరం 'ఆరోగ్యవంతమైన పట్టణాలు – ఆరోగ్యవంతమైన నేలలు' అంశంపై వివరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా, కళాశాల విద్యార్థులు, సిబ్బంది శ్రీకాకుళం ఆర్టీసీ బస్టాండ్ నుంచి డే అండ్ నైట్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, పట్టణవాసులకు నేల ప్రాముఖ్యతపై నినాదాల ద్వారా అవగాహన కల్పించారు. డే అండ్ నైట్ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎన్. నారన్నాయుడు, యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## బంటుపల్లిలో రైతులకు సబ్సిడీపై యూరియా పంపిణీ



**శ్రీకాకుళం, డిసెంబర్ 6 (వార్త):** కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుంటుందని, ప్రతీ రైతుకు రాయితీపై యూరియాను పంపిణీ చేస్తుందని ఎచ్చెర్ల శాసన సభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు అన్నారు. రైతులు ఏ విషయంలోనూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. రణస్థలం మండలం బంటుపల్లి పంచాయతీ పరిధిలోని రైతులకు శనివారం రోజున సబ్సిడీపై యూరియా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఈశ్వరరావు గారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని తెలియజేశారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, వారికి అవసరమైన సబ్సిడీ విత్తనాలు, ఎరువులను సమయానికి అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లంక ప్రభాకరరావు, బాలి శ్రీనివాసరావు, ఆకుల రవికుమార్, పిఏసిఎస్ డైరెక్టర్ పుణ్యపు శంకరరావు, హాస్పటల్ డైరెక్టర్ దన్నాన చిరంజీవి, ఎంపీటీసీ సంజీవరావు, కాయిత రమణ పాల్గొన్నారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళాలు ఇవ్వాలి

**శ్రీకాకుళం, డిసెంబర్ 6 (వార్త):** దేశ రక్షణలో అసువులు బాసిన, విధి నిర్వహణలో గాయపడిన మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమానికి ఉద్దేశించిన సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ప్రతి ఒక్కరూ ఉదారంగా విరాళాలు అందించాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా పరిషత్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముందుగా నిధికి విరాళం అందించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ పౌరులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు ఈ మహత్తర కార్యానికి పెద్ద మనసుతో సహకరించాలని కోరారు. రక్షణకు పాటుపడిన వీరుల పట్ల కృతజ్ఞతగా, వారి కుటుంబాల కోసం విరాళాలు ఇవ్వడం మన సామాజిక బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కూడా పతాక దినోత్సవ నిధికి తమ వంతు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి శైలజ, సిబ్బంది ఈశ్వరరావు, సుధాకర్, ఎన్‌సీసీ అధికారులు, జేఏసీ యూనియన్ సభ్యులు ఎస్.ఎన్. మూర్తి, అమ్మాజీ రావు, సానాపల రామారావు, మల్లేశ్వరరావు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.





# రబీలో వరి వేయొద్దు

* ఆరుతడి పంటలే వేసుకోండి * మూడు నెలలకోసారి బోర్డు సమావేశం * ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ తప్పనిసరి * ఇరిగేషన్ పనులు ప్రతిపాదనలు తక్షణమే సిద్ధం చేయండి * రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు * జడ్పీలో నీటిపారుదల సలహా మండలి సమావేశం

**శ్రీకాకుళం,డిసెంబర్ 6 (వార్త):** రబీలో వరి పంట తప్ప వేరుశనగ, ఇతర పంటలను రైతులు వేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలసి ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో ఆరుతడి పంటలు మాత్రమే వేయాలని రైతులను కోరారు. 3 నెలలకు ఒకసారి ఇరిగేషన్ బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం నిర్వహించి శాసన సభ్యులను ఆహ్వానించి సంబంధిత అధికారులను పిలవాలన్నారు. సమావేశాలను ఏర్పాటు చేస్తే సమస్యలు గుర్తించి సమస్యలు పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి గండీలు గుర్తించాలని మంత్రి ఆదేశించారు. శివారు ప్రాంతాలకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను నీటి సంఘాల ఛైర్మన్లు కోరారు. హిరమండలం రిజర్వాయర్‌లో అందుబాటులో ఉన్న నీటి వివరాలను ఎస్ఈ వివరించగా ట్యాంకులను నింపేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రబీలో వరి పంట మినహా వేరుశనగ, తదితర పంటలు వేసుకోవాలని, రైతులు గమనించాలని మంత్రి కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవడమైనదని, ప్రాజెక్టు ఛైర్మన్‌లు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రబీ పంటలపై రైతులకు అవగాహన చేయాలన్నారు. ఫిబ్రవరి నాటికి ప్రాజెక్టులో ఉన్న నీరు ఖాళీ చేయాల్సిన అవసరం ఉందని, బ్యారేజి పాడైనందు వలన బాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇరిగేషన్ ఎస్ఈ నాగావళి, వంశధార, నారాయణపురం బ్యారేజీల నుండి అందిస్తున్న నీటి వివరాలను వివరించారు. కాట్రగడ సైడ్ వివర్ నుండి రావలసిన నీరు తక్కువ వస్తుందని, అందులో ఉన్న పూడిక తీస్తే మరింత నీరు వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్రలో ఉన్న ప్రాజెక్టు పనులు పూర్తిచేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయించేందుకు చర్యలు చేపడతామన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఏవిధంగా ఉందో తెలియజేయాలన్నారు. తోటపల్లి లైనింగ్ పనులు, ఆఫ్షోర్, మహేంద్రతనయ, వంశధార రెండవ దశ పనులను గుర్తించి ప్రతిపాదనలు అందజేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఇరిగేషన్ పనుల పై తీసుకున్న నిర్ణయాలను, జిల్లా నుండి ఏ ఏ ప్రతిపాదనలు పంపుతున్నారో ముందుగానే తెలియజేస్తే సంబంధిత మంత్రితో మాట్లాడనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. వంశధార స్టేజ్–2 భూసేకరణకు సంబంధించి 28 ఎకరాలకు నష్ట పరిహారం ఎంత ఇవ్వాలో అప్ లోడ్ చేయాలని, వంద మంది రైతులు ఉన్నట్లు డిఈ మంత్రికి వివరించారు. నాగావళి, వంశధార అనుసంధానంపై చర్చించారు. ఈ యేడాది ఖరీఫ్ కు సాగునీరు త్వరగా విడుదల చేసినప్పటికీ గండీలు మూడు సార్లు పడ్డాయని, ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉన్ననాడే



సాగునీరు సవ్యంగా సాగుతోందన్నారు. శివారు భూములకు నీరు వెళ్లే విధంగా చూడాలన్నారు. నీటి సంఘాల సభ్యులు వారి పరిధిలో ఉన్న సాగునీటి సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. శాసన సభ్యులు కూన రవి కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ఉన్న కాలువల ద్వారా వచ్చే మురుగు నీరు, చెత్త సాగునీటి కాలువల్లోకి రాకుండా చూడాలన్నారు. తోటపల్లి రిజర్వాయర్, వంశధార కుడి, ఎడమ కాలువలపై చర్చించారు. ఎల్ఎంసి, ఆర్ఎంసిలలో ఉన్న పనులను గుర్తించి అంచనాలు తయారు చేసి సంబంధిత శాసన సభ్యులకు తెలియజేయాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు. సైడ్ వీవర్, లిఫ్ట్ ఇరిగేషన్, వంశధార ఫేజ్–2 పనులపై అంచనాలు తయారు చేసి సంబంధిత శాసన సభ్యులకు తెలియజేయాలని ఆదేశించారు. పలాస శాసన సభ్యులు గౌతు శిరీష మాట్లాడుతూ ఆఫ్షోర్ రిజర్వాయర్‌పై ప్రతీ మూడు నెలలకు ఒకసారి చేపడుతున్న పనులపై సమీక్షిస్తే పురోగతి తెలుస్తోందన్నారు. ఆఫ్షోర్ పనులకు సంబంధించి నెలకో పని చొప్పున లక్ష్యం పెట్టుకుంటే ప్రతీ నెల సమీక్ష కోసం అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రతీ మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేస్తే సమస్యలు ఉంటే పరిష్కారం చేయవచ్చన్నారు. హైలెవల్ కెనాల్‌కు సంబంధించి వివరాలను శాసన సభ్యులు కూన రవి కుమార్ అడుగగా హైలెవల్ కెనాల్‌కు సంబంధించి భూ సేకరణ పూర్తి అయిందని నష్ట పరిహారం ఇవ్వాల్సి ఉందన్నారు. నారాయణపురం ఆనకట్ట కు ఫీల్డ్ ఛానల్స్ వద్ద షట్టర్లు లేవని శాసన సభ్యులు కూన రవి కుమార్ చెప్పగా షట్టర్లు ఉంటే



శివారు భూములకు సాగునీరు వెళుతుందని, షట్టర్లు వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం కావాలని మంత్రి ఆదేశించారు. ఫ్లెడ్ బాంక్స్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రతిపాదనలు అందజేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు కూన రవి కుమార్, పలాస శాసన సభ్యులు గౌతు శిరీష, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, వంశధార ప్రాజెక్టు ఛైర్మన్ ఎ. రవీంద్రబాబు, నారాయణపురం ప్రాజెక్టు ఛైర్మన్ సనపల డిల్లీరావు, ఆర్డీఓలు కె. సాయి ప్రత్యూష, కృష్ణమూర్తి, వెంకటేష్, వంశధార డిప్యూటీ కలెక్టర్ జి. జయదేవి, ఇరిగేషన్ ఎస్ఈ సుధాకర్, ఈఈలు, నీటి సంఘాల ఛైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

# హోం గార్డుల సేవలు కీలకం

* ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయద్దు * హెల్త్, ప్రమాద బీమా కల్పనకు చర్యలు * హోంగార్డుల సంక్షేమానికి ప్రాధాన్యత * జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి * ఘనంగా 63వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం

**శ్రీకాకుళం, డిసెంబర్ 6(వార్త):** జిల్లా పోలీసు వ్యవస్థలో హోం గార్డులు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా ఎస్పీ కేవీ మహే శ్వర రెడ్డి అన్నారు. శనివారం తండేవలస జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం మైదానంలో నిర్వహించిన 63వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ముందుగా పరేడ్ కమాండర్ హోంగార్డ్ శశి భూషణ్, జిల్లా ఎస్పీకి గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం పరేడ్ కమాండర్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన రైజింగ్ డే పరేడ్‌ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. శాంతి సూచకంగా బెలూన్లు, పావురా లను గాల్లోకి వదిలారు. పరేడ్‌లో 4వ ప్లాటూన్ మొదటి బహుమతి గెలుచుకుంది. ఉత్తమ ప్రతిభ





కనబరిచిన పరేడ్ కమాండర్, ప్లాటూన్ కమాండర్, సిబ్బందికి ఎస్పీ మెడల్స్‌తో సత్కరించారు. ఇటీవల రిటైర్ హోంగార్డు రమణ మూర్తి, నకు జిల్లా వ్యాప్తంగా ఉన్న హోంగార్డు విభాగము వారి ఒక రోజు గౌరవ వేతనం 4.18 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1962లో ఓ కొద్ది మందితో స్వచ్ఛంద సంస్థగా ఏర్పడిన హోంగార్డ్ ఆర్గనైజేషన్ నేడు జిల్లాలో 699 మంది మహిళా, పురుష హోంగార్డులు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. విధి పట్ల నిబద్ధత, సమయపాలన, ధైర్యం ఇవన్నీ హోంగార్డు సిబ్బందిని ప్రత్యేకంగా నిలబెడుతున్న లక్షణాలు అని తెలిపారు. రథసప్తమి, శ్రీముఖలింగం వంటి వేడుకలు, పండుగలు, బందోబస్తు, ఎన్నికలు, ర్యాలీలు, శాంతి భద్రతల పరిరక్షణ వంటి అత్యవసర సమయంలో ముందుండి పనిచేస్తూ, ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారన్నారు. సమాజానికి సేవ చేయాలనే తపనతో, కఠిన పరిస్థితుల్లో కూడా తమ విధులను పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తున్నారని తెలిపానెరు. ట్రాఫిక్ నియంత్రణలోనూ, విపత్తుల సమయంలో సహాయక చర్యల్లోనూ, ప్రజలకు చేరువగా ఉండి, జిల్లాలో ఉన్న హోంగార్డులందరూ పోలీస్ సిబ్బంది కంటే తక్కువ ఏమి కాదని విధులు నిర్వర్తించడం గొప్ప విషయం అని తెలిపారు. జిల్లాలో హోం గార్డ్ సిబ్బంది క్రమశిక్షణ, వినయం, కర్తవ్య నిష్ట, పోలీసు శాఖ శక్తిని మరింత పెంచుతున్నాయని కొనియాడారు. హోం గార్డుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం జీతాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో, హోం గార్డుల వేతనాలను పెంచేందుకు ప్రభుత్వం సానుకూల చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. హోం గార్డులు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకూడదని, ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం హెల్త్ ప్రమాద బీమా వంటి సదుపాయాలను అందుబాటులోకి కార్యాచరణ సిద్ధం అయినట్లు తెలిపారు. ప్రతి నెల ఇచ్చే రెండు రోజుల విశ్రాంతి సెలవులకు తోడు, అత్యవసర పరిస్థితుల్లో అదనపు సెలవులు పొందే అవకాశం కూడా కల్పించామని ఎస్పీ వెల్లడించారు. హోం గార్డులకు విధి సంబంధమైన లేదా వ్యక్తిగతంగా ఏదైనా ఇబ్బంది ఉన్నట్లయితే, నేరుగా జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఏడాదిలో మరణించిన నలుగురు, రిటైర్మెంట్ పొందిన ఏడుగురు హోంగార్డులకు వెల్ఫేర్ నుంచి అందవలసిన అన్ని బకాయిలు చెల్లించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, డిఎస్పీ సీహెచ్ వివేకానంద, ఏఓ సీహెచ్ గోపినాథ్, సిఐలు ఇమ్మాన్యుల్ రాజు, పైడిపు నాయుడు, ఈశ్వరరావు, అవతారం, సూర్యచంద్రమౌళి, సన్యాసి నాయుడు, సత్యనారాయణ, ఆర్ఐలు నర్సింగరావు, క్రిష్ణ ప్రసాద్, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.





### ముగిసిన ఐఐఐటీ ఇంటర్
## క్యాంపస్ క్రీడా పోటీలు

**శ్రీకాకుళం, డిసెంబర్ 6 (వార్త):** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని నాలుగు క్యాంపస్‌ల విద్యార్థుల కోసం శ్రీకాకుళం ఐఐఐటీ ప్రాంగణంలో ప్రతిష్టాత్మక 'ఇంటర్ క్యాంపస్ స్పోర్ట్స్ టోర్నమెంట్' మూడవ రోజు ఉత్సాహంగా ముగిసింది. ఆర్జీయూకేటీ శ్రీకాకుళం స్పోర్ట్స్ బోర్డు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో వాలీబాల్, చెస్ వంటి పలు క్రీడాంశాల్లో తుది మ్యాచ్‌లు జరిగాయి. పురుషుల వాలీబాల్ విభాగంలో నూజివీడు క్యాంపస్ విజేతగా నిలవగా, ఆతిథ్య శ్రీకాకుళం రెండవ స్థానం దక్కించుకుంది. మహిళల వాలీబాల్, పురుషుల, మహిళల చెస్ విభాగాల్లో శ్రీకాకుళం క్యాంపస్ ఆధిపత్యాన్ని ప్రదర్శించి మొదటి స్థానాలను కైవసం చేసుకుంది. వాలీబాల్ తుది మ్యాచ్‌లు హోరాహోరీగా జరిగి ప్రేక్షకులను అలరించాయి. ఈ క్రీడా వేడుక ముగింపు సందర్భంగా జరి గిన కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ కొక్కిరాల వెంకట ధనబాలాజీ, పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ డాక్టర్ శివ రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ వాసు, వెల్ఫేర్ డీన్ డాక్టర్ రవి గేదెల పాల్గొన్నారు. విజేతలను, రన్నరప్‌లను వారు అభినందించారు. అధ్యాపకులు దిలీప్ కుమార్, కృష్ణంరాజు, ఇతర క్యాంపస్‌ల ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు, పీఆర్ఓ మామిడి షణ్ముఖ, అధ్యాపక, విద్యార్థి బృందం పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం పరిశీలన

**శ్రీకాకుళం, డిసెంబర్6(వార్త):** ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు శిక్షణ త్వరలో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో శ్రీకాకుళం గ్రామీణ మండలం తండేవలసలో ఉన్న జిల్లా పోలీసు శిక్షణా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రంలో ఇప్పటివరకు చేపట్టిన పూర్తి స్థాయి ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. శిక్షణా కేంద్రంలోని మైదానం, తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, బ్యారెక్స్, మంచి నీటి సరఫరా, మెస్, భోజనశాల, స్నానాల గదులు, విద్యుత్ సదుపాయాలు వంటి అంశాలను పరిశీలించారు. పోలీస్ శిక్షణలో ఉపయోగించే పరికరాలు, వస్తు సామాగ్రి తదితర అంశాలపై ఆరా తీశారు. కేంద్ర పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించిన జిల్లా ఎస్పీ, శిక్షణార్థుల కోసం శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్ వంటి కార్యక్రమాలకు ఉపయోగపడే మైదానాలను పరిశీలించి సూచనలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పోలీసు కానిస్టేబుల్ శిక్షణ త్వరలో ప్రారంభం కానున్నందున, శిక్షణ కేంద్రంలోని మైదానం సహా మౌలిక వసతులు సమగ్రంగా సిద్ధంగా ఉండాలని, అన్ని విభాగాలలో తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో అదనపు ఎస్పీ పి. శ్రీనివాసరావు, డీఎస్పీ వివేకానంద, సీఐలు ఇమ్మాన్యుయేల్ రాజు, పైడిపు నాయుడు, అవతారం, కృష్ణమూర్తి, ఆర్ఐలు నర్సింహారావు, శంకర్ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546